శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


వేములవాడ: అమ్మవారికి కుంకుమపూజ చేస్తున్న మహిళలు

జిల్లాలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల్లో దుర్గామాత విగ్రహాలను మేళతాళాలు, నృత్యాలతో శోభయాత్రగా మండపాలకు తీసుకువస్తుండగా, మహిళలు మంగళహారతులిచ్చారు. వేములవాడలో ప్రత్యేక బ్యాండ్ మేళాలు, నమిలిగుండుపల్లికి చెందిన ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం భారీ సెట్టింగ్‌లతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన మండపాలలో ప్రత్యేక వేదికలపై అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.

– వేములవాడ/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/బోయినపల్లి/గంభీరావుపేట/తంగళ్లపల్లి


వేములవాడ: శోభాయాత్రలో నృత్యం చేస్తున్న యువత


తంగళ్లపల్లి: చిన్నలింగాపూర్‌లో కొలువుదీరిన దుర్గామాత


గంభీరావుపేట: మండపానికి తరలివస్తున్న దుర్గామాత


ముస్తాబాద్‌లో మంగళహారతులిస్తున్న మహిళలు

క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాగుల రాములు

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో అబాద్ పార్టీకి సంబంధించిన పోస్టర్‌ని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి రాగుల రాములు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆబాద్ పార్టీ అండగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆబాద్ పార్టీ పోటీచేస్తుందన్నారు. ప్రజలందరూ ఇట్టి పార్టీని ముందుకు తీసుకెళ్ళాలని ఆయన కోరారు. నాయకులు శంకర్, సుధీర్, విజయ్‌కుమార్, రాజశేఖర్ ఉన్నారు.

సుంకరి ఇస్సాదారుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్లఅర్బన్: సుంకరి ఇస్సాదారుల సమస్యలు పరిష్కరించాలని సుంకరి ఇస్సాదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క పర్శరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. పట్టాదారులకే పట్టం కట్టి ఇస్సాదారుల పొట్టకొడుతున్న జీవో నెంబర్ 51, 85లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ జీవో వల్ల లక్షల మంది ఇస్సాదార్ల కుటుంబాలు రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 17న సిరిసిల్ల నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే జీవోను రద్దు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

'మరోసారి మోసపోవద్దు'

వీర్నపల్లి: ప్రజలు మరోసారి కేసీఆర్ చేతిలో మోసపోవద్దని, కేసీఆర్ ప్రభుత్వం వస్తే శ్రీలంక పరిస్థితి ఏర్పడుతుందని గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రమేశ్‌నాయక్ హెచ్చరించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేనిఫెస్టో చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, 2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతులకు ఉచిత ఎరువులు, నిరుద్యోగులకు రూ:3 వేల భృతి లాంటి అనేక హామీలు ఆయన మర్చిపోయారన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గంభీరావుపేట: మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన నక్క నవీన్ కుటుంబాన్ని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ఆదివారం పరామర్శించారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, మల్లేశం, దయాకర్‌రావు తదితరులు ఉన్నారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి..

బోయినపల్లి: రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్‌రావు ఆదివారం పరామర్శించారు. ప్రశాంత్‌రెడ్డిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఆయన వెంట వైస్‌ఎంపీపీ నాగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, అనుముల భాస్కర్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు



వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో రెండోరోజు ఆదివారం బతుకమ్మ సంబరాలు చేశారు. వివిధ రకాల పూలతో సిద్ధం చేసిన బతుకమ్మలతో మహిళలు ఆలయ ఆవరణలో బతుకమ్మపాటలతో ఆటలు ఆడి ధర్మగుండంలో నిమజ్జనం చేశారు. అనంతరం కోలాటాలతో సంతోషంగా గడిపారు.



మేనిఫెస్టో విడుదలపై సంబరాలు


వేములవాడలో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు


ఎల్లారెడ్డిపేటలో..

వేములవాడ: బీఆర్ఎస్ అభ్యర్థులకు బీఫామ్‌లు అందజేయడంతోపాటు మెనీఫెస్టో విడుదల చేయడాన్ని హర్షిస్తూ ఆపార్టీ నాయకులు తెలంగాణ చౌక్‌లో సంబరాలు జరుపుకున్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు కృష్ణహరి ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీలు నాగరాణి, అనసూయ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిషన్‌రావు, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు గాడిచర్ల దేవయ్య, ఈసరి కృష్ణ, బాపురావు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ అంజిరెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు ఆత్మీయ ఆహ్వానం

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి
- సీఎం సభకు వార్డుల వారీగా సభలు
- సన్నాహక కార్యక్రమాలతో జనసమీకరణ


మాట్లాడుతున్న జిందం చక్రపాణి

సిరిసిల్లటౌన్: తెలంగాణ అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ సిరిసిల్లకు వస్తున్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఆత్మీయ ఆహ్వానం పలుకుదామని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పిలుపునిచ్చారు. పట్టణంలోని పలువార్డుల్లో సభ నిర్వహణపై ఆదివారం సమావేశాలు నిర్వహించగా ఆయన మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, నేత కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందించిన సీఎం కేసీఆర్ సభ ఈనెల 17న బైపాస్ రోడ్డులో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తమవంతుగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, ప్రజాప్రతినిధులు దార్నం లక్ష్మీనారాయణ, అడిచర్ల సాయికుమార్, ఎండి సత్తార్, మ్యాన రవి, సుంకపాక మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్, అగ్రహారం, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, సర్పంచు అమృత, అంజమ్మ, ఎంపీటీసీ మామిండ్ల తిరుపతిబాబు, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి, శాంతినగర్, సీతారాం నాయక్ తండా, జవహర్‌లాల్ నాయక్ తండా, గర్జనపల్లి, లాల్ సింగ్ తండా, అడవిపదిర, రంగంపేట గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు గుగులోత్ కళ పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం

- బీఎస్పీ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్


మాట్లాడుతున్న లింగంపల్లి మధుకర్

సిరిసిల్లఅర్బన్: బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమని బీఎస్పీ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమని, ఆ దిశగా బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రజలు రాజకీయంగా సంఘటితం కావాలన్నారు. సిరిసిల్ల నియోజవర్గంలో ఇసుక, లాండ్, ఆసుపత్రుల మాఫీయా జరుగుతుందన్నారు. రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ యువతి ప్రవళిక మృతికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఇది ప్రభుత్వ హత్యేనన్నారు. ఈనెల 18న సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూరులోని జీకే పంక్షన్ హాల్‌లో సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఉంటుందని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు రమేశ్, పట్టణాధ్యక్షుడు తడుక భాను, గుండు ప్రేమ్‌కుమార్, నరేందర్, రమేష్, కమలాకర్, శ్రీనివాస్, అందే శ్రీనివాస్ పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. అవకాశమివ్వండి

- సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట: ప్రజా సమస్యలను పరిష్కారానికి తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్న స్థానికుడినని తనకు ఈసారి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ఓట్లు అభ్యర్థించారు. గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఆరు గ్యారంటీ కార్డులను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు మూల రాంచంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రానికి చెందిన ముస్లిం నాయకులు కేకే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐదో వార్డు నాయకుడు మోసిన్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు పార్టీలో చేరగా వారికి కేకే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హైమద్, ప్రశాంత్‌గౌడ్, శ్రీనివాస్, రియాజ్ పాల్గొన్నారు.

గడప గడపకూ కాంగ్రెస్

ముస్తాబాద్: మండలంలోని చీకోడు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అమరేందర్‌రెడ్డి, రమేశ్, ఎల్లం, గజ్జెల రాజు, బాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, రాంరెడ్డి, కొమురయ్య, లక్ష్మారెడ్డి, హరీశ్, బాలకిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'కులం పేరుతో రాజకీయం'

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ పార్టీ కులం పేరుతో రాజకీయం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్ విమర్శించారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ వీడినట్లు ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీ మున్నూరుకాపు పటేల్ నాయకులు రోడ్లపైకి రావడం విడ్డూరంగా ఉందన్నారు. నరేందర్, రవి, బాబు, సచిన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి 'కమలం' కార్యకర్తలు


కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తకు కండువా కప్పుతున్న నర్సయ్య

ఎల్లారెడ్డిపేట: బీజేపీ కార్యకర్తలు పది మంది ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని బొప్పాపూర్‌కు చెందిన బీజేపీ కార్యకర్తలు 10 మందికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. లేగల వినోద్‌రెడ్డి, బీజేపీ బూత్ ఎన్‌రోలర్ కొంగరి సతీశ్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు మానుక దేవేందర్ తోపాటు 10 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల కృష్ణ, కార్యదర్శులు వంగ గిరిధర్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చెన్నిబాబు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన యువకులు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా భూమేశ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కడకట్ల సతీశ్, విజయ్, గంట కనకరాజు, అంకుస్, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, వెంకటేశ్, రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

చొప్పదండి గడ్డమీద నీలిజెండా ఎగరేద్దాం


మాట్లాడుతున్న కొంకటి శేఖర్

బోయినపల్లి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గ ప్రజల అండతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చొప్పదండి గడ్డపై నీలి జెండా ఎగరేస్తామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొంకటి శేఖర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణలో బహుజన రాష్ట్రం వస్తుందని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు మాంకాళి తిరుపతి, అసెంబ్లీ అధ్యక్షుడు షమీమ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు అలువాల అజయ్, నాయకులు పాల్గొన్నారు.

సమాచారం

టెక్నికల్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

సిరిసిల్లకల్చరల్: తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ (టాస్క్) ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో పలు సాంకేతిక కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తోంది. సీ లాంగ్వేజ్, డేటా స్ట్రక్చర్ కోర్సుల్లో శిక్షణ పొందగోరే నిరుద్యోగ అభ్యర్థులు, విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య తెలిపారు. సోమవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతా యని పూర్తి వివరాలకు జిల్లా గ్రంథాలయ భవనంలో మొదటి అంతస్తులోని టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

నియామకం

రజక సంఘం మండల కార్యవర్గం

ముస్తాబాద్: మండల రజక సంఘం ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవమయ్యాయి. మండల శాఖ అధ్యక్షుడిగా పుల్లూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అల్వాల వేణు, నక్కదాసరి దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా సుద్దాల దేవయ్య, కోశాధికారిగా దీటి బాలయ్య, సహాయ కార్యదర్శులుగా సంఘం దేవయ్య, కొత్తపల్లి నర్సయ్య, సంయుక్త కార్యదర్శులుగా తెర్లుమద్ది బాబు, మార్కంటి బాలచంద్రం, ప్రచార కార్యదర్శిగా ఆకారం హరీశ్ ఎన్నికయ్యారు.

రెడ్డి సంఘానికి విరాళం



ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు అల్గిరెడ్డి అమరేందర్‌రెడ్డి మండల రెడ్డి సంఘానికి తన వంతుగా ఆదివారం రూ.20,116 నగదు విరాళంగా అందించారు. రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతుగా విరాళం అందజేసినట్లు అమరేందర్‌రెడ్డి తెలిపారు. తమ సామాజికవర్గంలోని నిరుపేదలకు ఈ సాయం అందించాలని కోరారు. రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, రావుల లింగారెడ్డి, సందుపట్ల రాంరెడ్డి, పారిపెల్లి రాంరెడ్డి, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



గంభీరావుపేట: మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యపై పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలో ఆదివారం మున్నూరుకాపు సంఘం నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కూర సురేశ్, నాయకులు పాల్గొన్నారు.